విషయము నెం. 513 :

విషయము :- స్ట్రే ప్లాట్లు మరియు ఆడ్‌బిట్లు పెండింగు ధరఖాస్తుదారులకు కేటాయింపు - ఆమోదము - గురించి.

---

నగరాభివృద్ధి సంస్థ వారు తమ తీర్మానము నెం. 18, తే/ 6-6-80 మరియు 8 తే/ 5-6-80 తమ లేఅవుట్లలో అక్కడక్కడ మిగిలిన స్థలములు మరియు అసాధారణ స్థలములు కేటాయించుటకు ఒక పద్ధతిని ప్రవేశపెట్టిరి. నగరాభివృద్ధి సంస్థ వారి గైడ్‌లైన్స్ ప్రకారము 250 చ.గ. అంతకు లోపు విస్తీర్ణముగల అసాధారణ స్థలములను ఆయా స్థలములకు ఆనుకొనియున్న కేటాయింపుదారులకు నగరాభివృద్ధి సంస్థ వారు నిర్ణయించిన ధరకు విక్రయించవలెను. అభివృద్ధి చెందిన లేఅవుట్లలో 250 చ.గ. మించిన అసాధారణ స్థలములను నగరాభివృద్ధి సంస్థ వారు నిర్ణయించిన ధరకు బహిరంగవేలము వేయవలెను.

ప్రభుత్వము వారు తమ ఉత్తరువులు నెం. 109 ఎం.ఏ. తే/23-2-84వ పెండింగు ధరఖాస్తుదారులకు ముసలవానిపాలెం మరియు మాధవధార లేఅవుట్లలో యిండ్ల స్థలములు కేటాయించుటకుగాను నగరాభివృద్ధి సంస్థ వారికి అనుమతించినారు:

అర్హులైన పెండింగు ధరఖాస్తుదారులకు ముసలవానిపాలెం మరియు మాధవధార లేఅవుట్లలో యిండ్ల స్థలములు కేటాయించగా యింకను 94 అధికాదాయ వర్గపు, 25 మధ్యతరగతి ఆదాయ వర్గపు ధరఖాస్తుదారులు యిండ్ల స్థలముల కేటాయింపుకు మిగిలియున్నవి.

పెండింగు ధరఖాస్తుదారులకు యిండ్ల స్థలములు కేటాయింపు వేయవలసిన బాధ్యత నగరాభివృద్ధి సంస్థ వారికి కలదు. కావున, మరియు ముసలవానిపాలెం మాధవధార లేఅవుట్లలో అధికాదాయ వర్గపు, మధ్య తరగతి ఆదాయ వర్గపు యిండ్ల స్థలములు ఖాళీగా లేనందువలనను ఈ అసాధారణ లేదా మిగిలిపోయిన స్థలములను బహిరంగ వేలము పద్ధతిని కాకుండా నగరాభివృద్ధి సంస్థ వారు నిర్ణయించిన ధరకు పెండింగు ధరఖాస్తుదారులకు కేటాయించవలెను. దీనికి గాను ప్రభుత్వము వారి ప్రత్యేక అనుమతి కావలసియున్నది.

ఈ విషయము విశాఖపట్నం నగరాభివృద్ధి సంస్థ సమావేశములో ఒక నిర్ణయము తీసుకొనుటకుగాను ఉంచబడినది.

513. ప్రభుత్వమునకు సిఫారసు చేస్తూ
తీర్మానించడమైనది